దళితుడుపై దూషించిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

డి.హెచ్.పి.ఎస్.జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి

విశాలాంధ్ర - గార : తను కొనుగోలు చేసిన భూమిని చూడడానికి వెళ్లిన ఎస్సీ కులానికి చెందిన పాల పోలారావుపై కులం పేరుతో దూషించి, చంపుతామని బెదిరించిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు బాధితుడు పోలారావుతో కలిసి గార పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితుడు పాల పోలారావు తోపాటు భూమి యజమానురాలు ఉప్పాడ రాములమ్మ కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా వున్నాయి. శ్రీకాకుళం జిల్లా గార మండలం శ్రీకూర్మం రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్లు 619/2 లో 0.70 సెంట్లు, 656/8 లో 0.715 సెంట్లు, 656/9 లో 0.35 సెంట్లు, 658లో 1.09 ఎకరాలు, 459/1లో 0.62 సెంట్లు, 452/9లో 1.13 సెంట్లు మొత్తం కలిపి 4.595 ఎకరాలు జీరాయితీ మెట్టు భూమిని శ్రీకాకుళం మండలం బలివాడ గ్రామ కాపురస్తులు ఉప్పాడ రాజారావు భార్య ఉప్పాడ రాములమ్మలకు వారసత్వంగా సంక్రమించి, వివిధ కోర్టుల ఉత్తర్వులు ప్రకారం ఫైనల్ డిక్రీ పొందియున్నది. ఆ భూమిని తేది.08.08.2023న అగ్రిమెంట్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసి పాల పోలా రావు భూమిని స్వాధీనం చేసుకున్నారు. సదరు భూములు ఉప్పాడ రాజారావు భార్య రాములమ్మ, వారి కుటుంబ సభ్యుల సంపూర్ణ హక్కులు కలిగి ఉన్నందున ఆ భూములను నేను అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసి భూమిని స్వాధీనం చేసుకున్నాను. ఈ దినం అనగా తేది.11.08.2023 శుక్రవారం ఉదయం 12:20 గంటల సమయంలో నేను కొనుగోలు చేసిన స్థలంపై వెళ్లి హద్దులు పరిశీలి స్తుండగా శ్రీకూర్మం గ్రామానికి చెందిన రెడ్డిక కులస్థులు అయిన గుజ్జీ రామారావు తండ్రి పొలినాయుడు వయస్సు సుమారు 48 సం.లు అను ఆసామీ పొలం నుండి పచ్చ గడ్డి కోసుకొని వెళ్తూ మా వద్ద నిల్చొని రాములమ్మ ఎందుకు వచ్చిందని అడిగితే రాములమ్మ తన పొలం టెక్కలికి చెందిన ఎస్సీ వాళ్ళకు అమ్మింది,పొలం చూపడానికి వచ్చింది అని అనగా ఏ మాల లంజా కొడుకు భూమి వద్దకు వస్తాడో భూమిపైనే చంపేస్తామంటూ బెదిరించి అక్కడ నుండి వెళ్ళిపోయాడు. ఆ వెంటనే కొయ్య గురయ్య రెండవ కుమారుడు కొయ్య రమేష్ వయస్సు 40 సం.లు మాతో సహాయకునిగా వచ్చిన నాగుల తవుడు బెహరా ఇంటి వద్దకు వెళ్ళి తన భార్య రమణమ్మకు నీ భర్త ఎవరితోనో భూమి వద్దకు వచ్చాడట, నీ భర్తతో పాటు ఆ వచ్చిన వారందరినీ చంపుతామని బెదిరించి సెల్ ఫోన్ నెంబరు తీసుకొని తవుడు బెహరాకు ఫోన్ చేసి వారు ఎక్కడున్నారో బస్ స్టాండ్ వద్ద ఉన్నాం రమ్మను చంపుతామని బెదిరించినారు. ఆ తరువాత చుక్క రాము ఇంటికి వెళ్ళి ఆరా తీశారు. తమరు ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకొని కొయ్య రమేష్, గుజ్జీ రామారావు లతోపాటు వారి కుటుంబ సభ్యులు అయిన కొయ్య గురయ్య,కొయ్య భాస్కరరావు, కొయ్య లోకేష్, కొయ్య సాయ్ ఏ సాయికుమార్, గుజ్జీ లక్ష్మణ, గుజ్జీ శ్రీనివాస్‌లు నుండి నాకు, నా మిత్రులకు ప్రాణ భయం ఉంది. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకొని, సమగ్రమైన దర్యాప్తు జరిపి, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖరావు, భూమి యజమానురాలు ఉప్పాడ రాములమ్మ, డి.హెచ్.పి.ఎస్.నాయకులు వై.వెంకటేశ్వర రావు, చిట్టి సింహాచలం పాల్గొన్నారు.

చంద్రబాబూ.. మాయమాటలు కట్టిపెట్టు!

- అంకెల గారడీతో అబద్ధాలింకెన్నాళ్లు?
- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - అరసవల్లి : వ్యవసాయం అంటే దండగ అన్న చంద్ర బాబు మళ్లీ మాటలగారడీతో ప్రజల్ని మభ్యపెట్టే వ్యూహంతో వచ్చారని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన శుక్రవారం శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడారు. వ్యవసాయం అంటే దండగ అని చెప్పే చంద్రబాబు ఇప్పుడు ప్రాజెక్టులపై ప్రేమ వలక బోస్తున్నారని అన్నారు. నిన్న శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ఆయన పూర్తిగా వాస్తవాలను కప్పిపుచ్చి మరోసారి కల్లబొల్లి కబుర్లకు దిగారన్నారు. ఎన్నికలు జరిగే ముందు ప్రతిసారి ఇలాగే ప్రజలను వంచించడం చంద్రబాబుకు అలవాటు అని వ్యాఖ్యానించారు. ఈ జిల్లా రైతాంగంపై మాటల్లోనే అంత ప్రేమ ఒలకబోస్తున్న చంద్రబాబు తాను అధికారంలో ఉన్న నాడే వంశధారను పూర్తి చేయాలి కదా? అని ప్రశ్నించారు. వంశధారను ప్రారంభించిందే వైఎస్సార్. 60 శాతం పనులు పూర్తి చేసింది వైయస్సారే.. అని అన్నారు. ఇది చారిత్రక వాస్తవమని చెప్పారు. ఆరు నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేసి మహానేత ఆశయాలను, కలలను సాకారం చేసేది మా సీఎం జగన్ మాత్రమే నని అన్నారు. మహేంద్రతనయ పై ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు ప్రారంభించింది వైయస్సార్ అని గుర్తుచేశారు. మీ హయాంలో ఆఫ్ షోర్ ప్రాజెక్టుకు ఒక్క పైసా కూడా కేటాయించక పోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు రూ.840 కోట్లతో రివైజ్డ్ శాంక్షన్ చేసి టెండర్లను అధికారులు ఆహ్వాని స్తున్నారని తెలిపారు. వంశధార - నాగావళి అనుసంధాన పనులు కనీసంగా 30 శాతం కూడా టీడీపీ ప్రభుత్వం చేయలేదు.. అప్పుడు గాలికి వదిలేసి ఇప్పుడు ఫోటోలు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పచ్చ మీడియాలో రాయించే మతిలేని రాతలని వివేకమున్న ఎవరూ నమ్మడం లేదన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క రూపాయి కూడా ఈ ప్రాజెక్టు కోసం టీడీపీ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. కుప్పం బ్రాంచ్ కెనాల్లోనూ కమీషన్లు వసూలు చేసుకుని, చంద్రబాబు అతని అనుచరులు చేతులెత్తేసిన వైనం తెలియంది కాదన్నారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు ఈ రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌ని సైకో సీఎం అంటూ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. ఏంపీగా ఉంటూ రామ్మోహన్ నాయుడు ఈ జిల్లా లోని ప్రజల సమస్యలు ఏనాడైనా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చి సొంతంగా ఒక్కపనీ చేయలేని రామ్మోహన్‌నాయుడు సీఎం జగన్ నే విమర్శించడం అతని అహంభావానికి నిదర్శనమన్నారు. రూ. వేల కోట్లతో ఈ జిల్లాలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులు అతని కళ్లకు కనిపించడం లేదని ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు.

అమరుల త్యాగాలను స్మరించుకుందాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా అమరుల త్యాగాలను స్మరించుకొనేలా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సి ఆర్ డి ఆఫీస్ ఆదేశాల మేరకు పంచాయతీలో శిలాఫలకం నిర్మాణాలు చేపట్టారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన త్యాగమూర్తులను స్మరించుకునే విధంగా కార్యక్రమాలు రూపొందించారు. నా మట్టి నా దేశం కార్యక్రమం నెల్లిపర్తి, వంజంగి, రామ చంద్రపురం, కత్యాచార్యుల పేట, వంజంగి పేట, ఎన్‌టి వాడ, తురకపేట గ్రామాల్లో కార్య క్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో మొక్కలు నాటి నేలతల్లికి నమస్కరించారు. స్వాతంత్ర వీరులకు వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లక్ష్మీ నర సమ్మ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

కాలనీ వివాదాలు తక్షణం పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పేదలకు ఇళ్ళకు ఇవ్వాలనే దృక్పథంతో చేపట్టిన జగనన్న కాలనీల నిర్మాణాల్లో ఏ విధమైన సమస్యలు ఉత్పన్నమైన తక్షణం పరిష్కరించేలా స్థానిక అధికారులు చొరవ చూపాలని ఆర్డీఓ సీతారామ్మూర్తి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, రెవిన్యూ అధికారులు, సచివాలయల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం కేటాయించే స్థలాల్లో వివాదాలు చోటుచేసుకునే పక్షంలో స్థానిక కమీషనర్, తహశిల్దార్, పోలీస్ అధికారులతో ఓ బృంధాన్ని ఏర్పాటు చేసుకుని సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

బాల్య వివాహాలు నిర్మూలనలో మహిళా పోలీసులు కీలక పాత్ర పోషించాలి

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని బాల్య వివాహాలు నిర్మూలనలో మహిళా పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గెద్దం ఉమ తెలిపారు. శు క్రవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాల సమావేశమందిరంలో బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కే.ఎస్.సి.ఫ్ వారి ఆధ్వర్యంలో 150 గ్రామాల మహిళా సంక్షేమ కార్యదర్శులు సిబ్బందికి, బాల్య వివాహాలను నిర్మూలన కోసము ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 31పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ బాల్య వివాహాలకి పాల్పడుతున్న వారిపైన పోలీసు కేసులు నమోదు చేయాలని, స్థానికంగా పనిచేస్తున్న మహిళా సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిదులు, స్వయం సహాయక సంఘాలు, కిషోర బాలికలు, యువత, వాలంటీర్లుకు, పురోహితులు, బాల్య వివాహాలుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సచివాలయాల్లో బాలలు చట్టాలు పై గోడ పత్రికలు ప్రదర్శించాలని తెలిపారు. కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ కమిషన్ బాల్య వివాహాలు నిర్మూలనలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రణాళికలుతో అన్ని జిల్లాల్లో సమీక్షలు, సమావేశాలు నిర్వహించి రాష్ట్రాన్ని బాల్య వివాహాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలో నియోజకవర్గ పరిధిలో గల మహిళా పోలీస్ సిబ్బందికి బాల్య వివాహాలు మీద అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళా కమిషన్ సభ్యురాలు గెద్దం ఉమ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తోందని అన్నార్, అయినా బాల్య వివాహాలు జరుగుతుండడం దురదృష్ట కరమని, సిబ్బంది బాధ్యతా యతంగా వ్యవహరించి పూర్తి స్థాయిలో నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశ డి.ఎస్.పి. వాసుదేవ్, జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సభ్యులు గన్నెప్పదు, రమణ మూర్తి, డి.సి.పి.ఓ రమణ మూర్తి, బ్రెడ్స్ ప్రతినిధి సింహాచలం, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్యానర్లు ధ్వంసం హేయమైన చర్య : టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కవిటీ : ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బెందాలం అశోక్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన బ్యానర్లు ధ్వంసం చేయటం హేయమైన చర్య అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని రామయ్య పుట్టుగ ఎమ్మెల్యే అశోక్ నివాసం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బెందాళం రమేష్, ఎస్‌వి రమణ,మణి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందనే దురుద్దేశంతో కాక్ష సాధింపు చర్యగా బ్యానర్లు ధ్వంసం చేసే చర్యకు పాల్పడ్డారని అన్నారు.అశోక్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు, అధికారులు పార్టీలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయ కులు ఎమ్మెల్యే అశోక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారని అన్నారు. అయినప్పటికీ గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కొజ్జిరియా, ప్రగడ పుట్టుగ జంక్షన్, కొత్తూరు జంక్షన్ల వద్ద ఎమ్మెల్యే అశోక్ జన్మదిన, వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన బ్యానర్లు ధ్వంసం చేయటం దుర్మార్గపు చర్యని అన్నారు. 2024 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ విజయ దంక మోగిస్తుందని ఉద్దేశంతో కక్ష పూరితంగానే గుర్తు తెలియని వ్యక్తులు బ్యానర్లు ధ్వంసం చేసి తమ ఉనికిని చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాసుదేవ్ రౌలో, పుల్లట సంతోష్, కడియాల వెంకటరావు, సంతోష్, జయదేవ్, రెయ్య భాగ్యశ్రీ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులూ ఫ్యాప్టో 12 గం.ల నిరసన విజయవంతం చేయండి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఉద్యోగ, ఉపాధ్యా యుల మరియు పాఠశాల విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12వ తేదీ కలెక్టరేట్ ఎదుట చేయతలపెట్టిన 12 గంటల నిరసన దీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి ఒక ప్రకటనలో మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యా రంగం సంక్షోభంలో పడిందని ప్రభుత్వం యొక్క శాస్త్రీయమైన విధానాల వలన ప్రభుత్వ పాఠశాలల నుంచి నాలుగు లక్షల మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేసినటువంటి జాతీయ విద్యా విధానం, 3,4,5 తరగతుల విలీనంతో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక తరగతి గదులు వెలవెలబో తున్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గారు పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులని భయాందోళనలకు గురి చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి గారు సిపిఎస్ రద్దు చేస్తామని పాత పెన్షన్ పున రుద్ధరణ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి కమిషనర్ మన్మోహన్ సింగ్ గారు ఇంతవరకు నెలరోజులు గడిచినప్పటికీ చార్జి తీసుకోలేదని తక్షణమే మార్కెట్ ధరలకు అనుగుణంగా 50 శాతం మధ్యంతర భృతితో పిఆర్సి ప్రకటించాలన్నారు. ఆదర్శ పాఠశాలలకు 010 హెడ్ జీతాలు, పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులకు కనీస వేతనం చట్టం అమలు చేసి 30 శాతం వేతనాలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో విలీనమైనటు వంటి ఎయిడెడ్ ఉపాధ్యాయులకు భవిష్య నిధి, ఆరోగ్య కార్డులు, మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఉన్నటువంటి 60 వేల మంది ఉపాధ్యాయుల రెండు నెలల జీతాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ సర్వీస్ రూల్స్ ఆమోదింపజేసి పదోన్న తులు బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

బాబు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు : వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు బహిరంగ సభలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు మాటలు, హామీలును నమ్మే స్థితిలో ప్రజలు లేరని పాతపట్నం నియోజికవర్గ వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం ఇక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వంశధార ప్రాజెక్ట్ నిర్వాసితులు కు మీరు అధికారం లోనున్నప్పుడు ఏమి చేశారు మహాశక్తి పేరు తో పథకాలు అంటూ చెప్తున్నారు దొక్ర మహిళల బ్యాంక్ అప్పులు మీరు మాఫీ చెయ్యలేదు అన్నారు. రైతులకు మీరు చేసింది ఏమీ లేదు.రానున్న ఎన్నికల్లో ఓట్లు కొసమేమీ పాట్లు అని ఆయన విమర్శించారు ఈ మీడియా సమావేశంలో స్థానిక నాయుకులు రేగేటి కన్నయ్యా స్వామి, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డులు ఉపయోగించి అద్భుత ఫలితాలు సాధించవచ్చు

విశాలాంధ్ర - పొందూరు : ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డులతో అద్భుత ఫలితాలు సాధించ వచ్చునని మండల విద్యా శాఖాధికారి పట్నాన రాజారావు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కింతలిలో ఉపాధ్యాయులకు జరిగిన శిక్షణా తరగతుల ముగింపు కార్య క్రమంలో ఆయన మాట్లాడారు.ఎంతో ఖరీదైన డిజిటల్ బోర్డులను ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదుల్లో ఏర్పాటు చేయాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించిందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉపాధ్యా యులు చక్కగా బోధన చేయాలని తెలిపారు. ఏ కార్పొరేట్ పాఠశాలల్లో లేని సదుపాయం ప్రభుత్వ పాఠశాలల్లో లభ్యమవుతుందని అన్నారు. మొబైల్ ఫోన్, లాప్ టాప్, కంప్యూటర్, యుఎస్‌బిలతో అను సంధానం చేసి పాఠాలు చెప్పే అవకాశం వీటి ద్వారా కలుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కవితలకు ఆహ్వానం

విశాలాంధ్ర - ఆమదాలవలస : విశ్వ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కవితలకు ఆహ్వానం పలుగుతున్నట్లు విశ్వ సాహితి సంస్థ అధ్యక్షులు పివి నర సింహం మాస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రచయితలు కవితా సంకలనానికి 25 వరుసలకు మించకుండా వచన/ పద్య కవితలను ఆగస్టు 31వ తేదీలోగా అందే టట్లు పంపించాలని కోరారు. సామాజిక సమస్యలను ప్రతిబింబించే అభ్యు దయ కవితలను ఫోన్లో టైప్ చేసి 9490283743 నెంబర్కు వాట్సాప్‌లో పంపించాలని కోరారు. రచన, రచయిత పేరు, చిరునామా ఫోన్ నెంబర్ విడివిడిగా రాయాలన్నారు. హామీ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు. కవిత 25 వరుసలకు మించరాదు అన్నారు. ఎంపిక చేసిన కవితలతో కవితా సంకలనం వేయబడునని నవంబర్ నెలలో ఆవిష్కరిస్తామని తెలిపారు. హార్డ్ కాపీని విశ్వ సాహితీ సంస్థ కార్య దర్శి కే.జనార్దన్ రావు, సాహితీ నగర్, బిఆర్.నగర్ ఆము దాల వలస 53, 21, 85, శ్రీకాకుళం జిల్లా చిరునామాకు పంపాలన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న ఐడల్ విజేత

విశాలాంధ్ర - అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని శు క్రవారం ఉదయం ఆహా ఓటిటిలో ప్రసరమయ్యే, తెలుగు ఇండియన్ ఐడల్ 2 విజేత సౌజన్య భాగవతుల దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించు కున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి, తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. వీరితోపాటు ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ ఉన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి అనంతపురం 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు నిమిత్తం ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు కాశీబుగ్గ విద్యుత్ ఎ.ఇ నాగభూషణరావు ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ పరిధిలో ఉన్న రామక్రిష్ణాపురం, జగనన్నకాలని, ఇంగిలిగాం, జీఎంఇ, ఇండస్ట్రీయల్ ఎరియా, శ్రీనివాసనగర్, నెహ్రూనగర్, రోటరీనగర్, ఎంపిడివో కార్యాలయం, పాత జాతీయ రహదారి, పూజారవీధి, చినబాడాం, నర్సిపురం, రైల్వేగేటు డౌన్, పెసరపాడు, అంతరగుడ్డ, తాళ్లభద్ర, పద్మనాభపురం, పద్మనాభ పురం కాలని, అంబుసోలి, నీలాపురం, జయరామచంద్రపురం, నెమలినారాయణపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని తెలిపారు. దీనిని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి నెమలినారాయణపురం జాతీయ రహదారిపై శుక్రవారం వెకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కంచిలి మండలం పురుషోత్త పురం గ్రామానికి చెందిన పందిరి బాసుదేవరావు (60) అక్కడికక్కడే మృతి చెందారు. కాశీబుగ్గ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పందిరి బాసుదేవరావు మతిస్థితిమితం లేకపోవడంతో కంచిలి మండలం పురుషోత్తపురం వద్ద టీ తాగుకుంటూ జాతీయ రహదారిపై నడుచుకుంటూ వస్తుండగా నెమలినారాయణపురం జాతీయ రహదారి వద్ద గుర్తు తెలియని వాహనం బలంగా ఢీ కొనడంతో బాసుదేవరావు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన జరిగిన వెంటనే కాశీబుగ్గ సి.ఐ శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీ లించారు. మృతుడికి భార్య చంద్రమ్మ, కుమారుడు భువనేశ్వరరావులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కాశీబుగ్గ హెచ్.సి సీతారామ్ తెలిపారు.

మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - పలాస : మణిపూర్ ఘటన రోజురోజుకు దాహనకాండంగా మారిందని, మణిపూర్ ఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల కార్మిక సమాఖ్య జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోదన, జిల్లా అధ్యక్షులు డి.నారాయణమూర్తిలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలం బొడ్డపాడు గ్రామంలో అమరవీరుల స్మారక మందిరం వద్ద ప్రగతి శీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో మణిపూర్ దమనకాండను ఖండిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరుగుతున్న దారుణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవీకి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. పథకం ప్రకారం మెయితిలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసీ చట్టాలను సవరించి దేశ సంపదను ఆదాని, అంబానీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ ఘటనపై కేంద్ర హెూం మంత్రి అమిషా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.శ్రీరాములు, ఆర్.గుణవంతు, తామాడ తిలోచన, యంపల్లి జోగారావు, మద్దిల ధర్మారావు, కారి పురుషోత్తం, అందాల కోటేశ్వరరావు, బి.సింహాద్రి, బత్తిన వాసుదేవరావు, వంకల సరస్వతిలు పాల్గొన్నారు.

చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : 'సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' కార్యక్రమంలో భాగంగా గురువారం టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలో పర్య టించారు. వంశధార - నాగావళి అనుసంధాన హైలెవల్ కాలువను, హిరమండలం వద్ద వంశధార ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం ఛలో ఢిల్లీ కార్యక్రమంపై చంద్రబాబునాయుడుకు శంకర్ వివరించారు.

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది : 114వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నా క్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ శుక్రవారం 114వ రోజు కొనసాగించారు. స్థానిక పాత బస్టాండ్ లో 114వ రోజు అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పలుచోట్ల పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్‌ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 550 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ కౌన్సలర్ అంబటి లక్ష్మి రాజ్యం, కమలనాథ్, చిడి బాలు, ఎస్‌వీ రమణ, నరసింహ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్య పరిష్కరించాలి : పెద్దబాడాం గ్రామస్తులు వినతి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి మార్గం లేక పెద్దబాడాం గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అంతరకుడ్డ, చినబాడాం రోడ్డు సమస్యను పరిష్క రిస్తే తమకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందిస్తూ పెద్దబాడాం గ్రామస్తుల సమస్యను పరిష్కరించారు. దీనికి ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీత మోహన్, వైసీపీ నాయకులు నర్తు చంద్రమోహన్ యాదవ్, కొర్రాయి గోపి, ఉపసర్పంచ్ ఉమాశంకర్, బూత్ కన్వీనరు పీత తాతారావు, వార్డు సభ్యులు మన్మథరావు, చలపతిరావు, గృహసారథి బాడ గణపతిలతో పాటు గ్రామస్తులు పాల్గొనార్రు.

చేసిన సేవలు గుర్తింపునిస్తాయి : ఎంఈఓ చిన్నవాడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : తన ఉద్యోగంలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. మండలంలో 11 ఏళ్లపాటు మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఆర్పిగా విధులు నిర్వహించిన హనుమంతు వెంకటరావు పలాస బదిలీ కావడంతో ఆయన్ను, సంతబొమ్మాళి ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం సాలువలు పూల మాలలతో, తోటి సీఆర్పీలు ఎంఈఓ లు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రావు తన విధినిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుసరించి, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ మంచి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎంఇఓ అర్జునుడు, నాడు నేడు జేఈ వెంకట్రావు, సిఆర్‌పిలు అర్జాల తేజ, శమల్ల కృష్ణారావు, శంకర్రావు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది అశోక్, పతిత, నారాయణరావుతో పాటు పలువురు సిఆర్పిలు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలి

విశాలాంధ్ర - సోంపేట : వర్షాభావ పరిస్థితుల వలన రైతులు ఈ ఏడాది పంటకు నోచుకోని పరిస్థితి ఏర్పడిందని ఈ నెల 20వ తేదీలోగా వర్షాలు రాని పక్షంలో వ్యవసాయశాఖ రైతులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించి వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కర్రి కామేశ్వరరావు అధ్యక్షతన శు క్రవారం వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ సత్యన్నారాయణ మాట్లాడుతూ సాగుదారుపత్రాల ప్రాముఖ్యతను వివరించారు. మండల వ్యవసాయాధికారి నర్సింహమూర్తి పంట పరిస్థితి వివరిస్తూ ఈ-క్రాప్ నమోదుకు సహకరించాలని కోరారు. పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డాక్టర్ చైతన్య కోరారు. కార్యక్రమంలో అధికారులు సూర్యప్రకాష్, వ్యవసాయ సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

18 నాటికి ఇంటింటి సర్వే శత శాతం కావాలి : కలెక్టర్ శ్రీకేశ్‌లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఓటర్ల నమోదుపై జరుగుతున్న ఇంటింటి సర్వే ఈ నెల 18నాటికి శత శాతం పూర్తికావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం కలెక్టర్ ఛాంబరులో మునిసిపల్ కమిషనర్లు, ఈఆర్ఓ, ఎ ఈఆర్ఓలు, బిఎల్ఓలు, సూపర్వైజర్లతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 21న ప్రారంభమైన ఇంటింటి సర్వే ఈ నెల 21తో ముగియనున్నట్లు చెప్పారు. అయితే ఇప్పటి వరకు యాప్ పరంగా 32 శాతం మాత్రమే సర్వే పూర్తయిందని, మిగిలిన జిల్లాలు దాదాపు 80శాతం వరకు పూర్తి చేశాయని కలెక్టర్ గుర్తుచేశారు. యాప్ లో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నట్లు గుర్తించినప్పటికీ పలు జిల్లాలు చివరి దశకు చేరువలో ఉన్నాయని పేర్కొన్నారు. వేకువజామున మరియు సాయంత్రం వేళల్లో యాప్ బాగా పనిచేస్తున్నందున, ఆ సమయాల్లో బిఎల్ఓలు పనిచేసి లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఇది కొంత కష్టతరమైనప్పటికీ అనుకున్న లక్ష్యసాధన కోసం అందరూ కష్టపడి పని చేయాలని కలెక్టర్ కోరారు. మన లక్ష్యాలను సాధించేందుకు ఇంకా 10రోజుల గడువు మాత్రమే ఉన్నందున,దీన్ని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ యాప్ పరంగా కొంత తక్కువగా ఉన్నప్పటికీ, ఫిజికల్ గా ఆగస్టు 18 నాటికి శత శాతం సర్వే పూర్తికావాలని అన్నారు. సర్వే పరంగా చూస్తే టెక్కలి నియోజక వర్గం అన్నిటికంటే వెనుకంజలో ఉందని, అక్కడ 57శాతం మాత్రమే సర్వే ఫిజికల్ గా జరిగిందని అన్నారు. సారవకోట 34 శాతం, కోటబొమ్మాళి మరియు సంతబొమ్మాళి 53.4 శాతం మాత్రమే పూర్తిచేసారన్నారు. సరిగా పనిచేయని బిఎల్ఓల వలన జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని, పనిచేయని అధికారులను సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడ బోమని కలెక్టర్ హెచ్చరించారు. శని,ఆది వారాలు, స్వాతంత్ర దినోత్సవం మరియు రానున్న ఆదివారం ప్రభుత్వ సెలవు రోజులు అయినప్పటికీ ప్రతి బిఎల్ఓ సిబ్బందితో కలిసి పనిచేసి లక్ష్యాలు సాధించాలని అన్నారు. ఎవరైనా పనిచేయకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గారలో 13 శాతం మాత్రమే సర్వే పూర్తయినట్లు ఆన్ లైన్ లో కనిపిస్తుందని, మీ పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఎల్ఓలు ఫారం 6, 7, 8 తమతో పాటు ఉండాలని, జిల్లా లో జరిగిన 90వేల తొలగింపు ఓటర్లను మరల మరోమారు పునఃపరిశీలించాల్సి ఉందని చెప్పారు. ఈ.ఆర్.ఓ, ఏ.ఈ.ఆర్.ఓలు రాజకీయ పార్టీలతో సమావేశాలను నిర్వహించాలని, వారికి చేర్పులు, తొలగింపులు, మార్పులు వివరాలు అందజేసినట్లుగా సంతకాలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

దేశభక్తిని పెంచేందుకే నామట్టి..... నాదేశం

ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రజలందరిలో దేశభక్తిని పెంపొందించేందుకు నా మట్టి- నాదేశం కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని స్థానిక మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. వీరు శుక్రవారం మండలంలోగల కోటబొమ్మాళి గ్రామంలో పశువైద్యశాల అవరణలో నా భూమి- నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అందరిలో దేశభక్తిని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచనల మేరకు నామట్టి- నాదేశం కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అజాధిక -మృత్ మహెూత్సం పేరిట పెద్దఎత్తున ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో మట్టిని సేకరించి దేశ కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు. ప్రతిజ్ఞ, అమరవీరుల గౌరవ వందనం, మొక్కలు నాటే కార్యక్రమం వసుధా వందనం, భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశంతో కూడిన శిలాఫలకం ఆవిష్కరణ, అమరవీరుల త్యాగాలను గుర్తించడం వంటి ఐదు రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే భారతదేశం యొక్క ఐక్యమత్యాన్ని రక్షించి దేశ పౌరుడిగా ప్రతి ఒక్కరూ తన కర్తవ్యాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం చెరువు ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు బోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, దుంగ శిమ్మన్న మాస్టర్, బోయిన క్రిష్ణారావు, ఈవోపీఆర్డీ తుల రాజారావు, ఉపాధిహామీ క్లస్టర్ జేఈ జి. హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చీపుర్లపాడు పంచాయతీలో యర్రబంధ చెరువు వద్ద సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్నల అద్వర్యంలో నామట్టి- నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి చెరువుగట్టుపై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీసీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ భీమా తక్షణ ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం పాలతలగాం పంచాయతీ పాలతలగాం గ్రామానికి చెందిన నమ్మి చిన్నారావు మృతి చెందడంతో, అతని భార్య కు వైఎస్సార్ భీమా తక్షణ ఆర్థిక సహాయంలో భాగంగా పదివేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ నెక్కట్ల అప్పన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమా పథకం ప్రతినిధులు, మండల వైకాపా యువ నాయకులు నెక్కట్ల నరేష్ ఎంపీటీసీ అట్టాడ అరుణ అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి కర్రి రాజేంద్ర, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఉన్నారు.

మహిళకు రక్తదానం

విశాలాంధ్ర - సోంపేట : వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి గ్రామానికి చెందిన పార్వతి అనే మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఓ పాజిటివ్ రక్తం కావాలని కోరిన వెంటనే సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షులు దుద్ది శ్రీనివాస్ అప్రమత్తమయ్యారు. రోటరాక్ట్ వైస్ ప్రెసిడెంట్ 23వ సారి మహిళ కోసం రక్తం దానం చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంపై క్లబ్ సెక్రటరీ రవికుమార్, సభ్యులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టల జిల్లా మెరిట్ జాబితా విడుదల

ఈ నెల 20న కంప్యూటర్ టెస్ట్, సర్టిఫికేట్ వెరిఫికేషన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ 23/2021 ద్వారా వెలువడిన జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించి జిల్లా పోస్టుల మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంబంధిత పోస్టులకు కంప్యూటర్ ప్రొఫిసియన్సీ అర్హత కలిగిన అభ్యర్థుల జాబితాను 1:2 నిష్పత్తిలో జాబితా జిల్లా కలెక్టర్ కార్యాలయం, అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో నోటీస్‌బోర్డులో పెట్టడం జరిగిందని, అలాగే srikakulam.ap.gov.in వెబ్సైట్‌లో జాబితా ఉందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు కు ఈ నెల 20 వ తేదీన ఎచ్చెర్లలోని శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో కంప్యూటర్ అర్హత టెస్ట్‌తో పాటు సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఎస్ ఎస్ సీ, ఇంటర్, డిగ్రీ, అన్ని విద్యార్హతల సర్టిఫికేట్‌లతో పాటు కుల ధృవీకరణ పత్రాలు, 4వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్, హాల్ టికెట్, విభిన్న ప్రతిభావంతులు సదరం సర్టిఫికేట్, బీసీ అభ్యర్థులు ఓబీసీ నాన్ క్రిమీలేయర్ సర్టిఫికేట్, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులు ఈడబ్ల్యుఎస్ సర్టిఫికేట్ సంబంధిత ధృవీకరణ పత్రాలు అన్నీ ఒరిజినల్స్‌తో 20వ తేదీన ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

వాడవాడలా నా భూమి నా దేశం కార్యక్రమాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఆజాద్ ఇక అమృత్ మహెూత్సవ కార్యక్రమాలలో భాగంగా వాడవాడలా నా భూమి నా దేశం నేల తల్లికి వందనం కార్యక్రమాలు జరిగాయి. మరువాడ పంచాయతీలో సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, ఎంపీటీసీ సూరాడ రాజారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బోరుభద్రలో సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, ఎంపీటీసీ చింతాడ జయ చిన్నారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అలాగే నౌపడా పంచాయతీలో సర్పంచ్ పిలక బృందా రవికుమార్ రెడ్డి, ఎంపీటీసీ దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే వడ్డీ తాండ్రలో సర్పంచ్ ప్రతినిధి కోత సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల, పంచాయితీ ఈవోఆర్డి హనుమంతు శశిభూషణరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో వాసు నాయుడు, తో పాటు ఆయా పంచాయతీలకు చెందిన నాయకులు, అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి ప్రకృతిని కాపాకుందాం : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకుందామని, మనతరం, మనతరువాత తరం రాబోయే రోజుల్లో సంతోషంగా జీవనం సాగించాలంటే ప్రతి ఒక్కరూ ఆవకాశం ఉన్న చోట మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళి ఎల్ఐసీ కార్యాలయం ఆద్వర్యంలో వృక్షో రక్షితి రక్షిత కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణకు, వాతవరణ సమతుల్యతకు మొక్కలు నాటడం అవశ్యమన్నారు. మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్క జీవించే విధంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సింగుపురం వినోద్, పూజారి లక్ష్మణరావు, ఈవోపీఆర్డీ తులా రాజారావు, ఉపాధిహామీ క్లస్టర్ జేఈ జి. హరిప్రసాద్, ఎల్ఐసీ బ్రాంచ్‌మేనేజర్, ఏజెట్లు కవిటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా లంపి స్కిన్ వ్యాధి నివారణకు టీకాలు

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాడి పశువుల రక్షణ ధ్యేయంగా మండల పశు సంవర్ధక శాఖ ఏ డి పొన్నాడ బాలకృష్ణ సూచనలు మేరకు మండలంలో విస్తృతంగా పాడిపశువులకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నారు. ఇందులోభాగంగా శుక్రవారం రాపాక గ్రామంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది బంగారు తల్లి, స్వాతిప్రసాద్లు 200 పాడి పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రతి రైతు ఈ టీకాలను వినియోగించుకోవాలని కోరారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతులకులంపి స్కిన్ వ్యాధి లక్షణాలు, వ్యాధి కారణంగా పశువుల అనారోగ్య పరిస్థితులు, నిర్లక్ష్యం చేస్తేపశువుల జీవన పరిస్థితులువిపులంగా తెలియచేశారు. పాడి పశువులకు ఉచితంగా ప్రభుత్వం లంపి స్కిన్ వ్యాధి పై టీకాలు వేస్తున్న దృశ్య రైతులు ముందుకు వచ్చి అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరుతున్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ... తహశీల్దార్ శేఖర్

విశాలాంధ్ర - కవిటి : మొక్కలు నాటి వాటిని సంం`క్షించడం ద్వారా మానవ మనుగడ ముడిపడి ఉందని తహసిల్దార్ పి.శేఖర్, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మన భూమి మన దేశం కార్యక్రమం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర ఆదేశాల మేరకు ఉషోదయ సంఘం ఆధ్వర్యంలో కవిటిలో సుమారుగా 50 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.నాటిన మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా సుమారు 50 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సూర్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రామచంద్రరావు, ఉషోదయ యువజన సంఘ కార్యదర్శి పులకల వెంకట రావు, మాజీ సర్పంచ్ మదు, సంఘ ఉపాధ్యక్షులు హరి, సహా కార్యదర్శి మోహనరావు, జన్ని లోకనాథం, పొల్లాయి ఉమామహేశ్వర రావు, బావన రవి, ఆరంగి కృష్ణారావు, పందిరి దశ, బిపి రెడ్డి, జ్ఞాన నంద, పోలీస్ సిబ్బంది ఉషోదయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో వృదాగా పోతున్నత్రాగునీరు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో పలు కాలనీలకు కుళాయిల ద్వారా పంపిణీ చేస్తున్న త్రాగునీరు వృదాగా పోతుంది. వీధిలో వేసిన కుళాయిలకు టాప్‌లు వేయక పోవడంతో కుళాయిలు విడిచిపెట్టినప్పుడు ఈ పైపుల ద్వారా త్రాగునీరు వృదాగా పోవడమే కాకుండా వీధి మొత్తం నీటితో నిండిపోతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ విషయం సంబందిత పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయా కాలనివాసులు పేర్కొన్నారు. అలాగే పలు కాలనీలలో డ్రైనేజీలలో మురికినీరు బయటకు వెళ్లకపోవడంతో ఆ డ్రైనేజీ గుండా మురికి వాసన రావడంతో పాటు దోమలు, ఈగలు సైరవిహారం చేస్తున్నాయని దీంతో రాత్రి వేళ్ళల్లో ఇంట్లో పడుకోలేకపోతున్నామని, డ్రైనేజీలు శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లాలని పలుమారు ఈవోకు చెప్పినా పట్టించుకోవటం లేదని పలువురు గ్రామస్థులు వివరించారు. ఇప్పటికైనా ఎంపీడీవో స్పందించి వృదాగా పోతున్న తాగునీటిని హరికట్టాలని, అలాగే మురికితో నిండిన డ్రైనేజీలను శుభ్రం చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నైపుణ్య శిక్షణలను వినియోగించి ఉపాధి పొందండి

ఆర్ధ్ సంస్థ డైరెక్టర్ సన్యాసిరావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : మహిళలు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే శిక్షణలను వినియోగించుకుని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని ఆర్ధ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు తెలిపారు. ఆర్ధ్ సంస్థ కార్యాలయంలో శుక్ర వారం డైరెక్టర్ మాట్లాడుతూ మహిళలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందని ఆసక్తి గల అభ్యర్థులు ఈ శిక్షణ కార్యక్రమాలు వినియోగించు కోవాలన్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళల్లో ఆర్థిక స్థితి, జీవనోపాధి అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మొదటి శిక్షణ కింద కొబ్బరి పీచుతో విలువ ఆధారిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణలో 60 మందికి శిక్షణ మందస మండలంలో నిర్వహించడం జరుగుతుందని అక్కడ దువ్వాడ భాగ్యవతి ని సంప్ర దించాలి, వివరాలుకు ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలి అన్నారు. రెండవ శిక్షణ కార్యక్రమం బ్లాక్ పెయింటింగ్ మరియు మగ్గం వర్క్ గురించి శిక్షణ కార్యక్రమానికి ఆమదాలవలస మండలంలో శ్రీనివాస చార్యులపేట గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కింద నెంబర్ 7780617418కు సంప్రదించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమా వినియోగించుకోవాలని సన్యాసిరావు ప్రకటనలో తెలిపారు.

రైతుల సమస్యలు పట్టించుకోని బాబు : చింతాడా

విశాలాంధ్ర - కొత్తూరు : అధికారంలో నున్నప్పుడు రైతుల సమస్యలు పట్టించుకోని తెలుగుదేశం అధినేత నారా చంద్ర బాబు నాయుడు. రానున్న ఎన్నికల్లో అధికారం కోసం రైతులు, మహిళలు, వంశధార నిర్వా సితులుకు న్యాయం చేస్తాం అనడం నమ్మ శక్యం కాదు అని.కొత్తూరు పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు చింతాడా సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో మీడియా తో మాట్లాడారు..సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేసింది ఇచ్చిన హామీలు నెరవేర్చింది అన్నారు. ఈ సమావేశంలో చింతాడాతో పాటు వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లే శ్రీనివాస్‌రావు. వైసీపీ నాయుకులు గండివలస ఆనంద్ రావు, కృష్ణమోహన్, ధూళి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - పలాస : దివ్యాంగులు మరియు వయోవృద్ధులు బహుళ ప్రయోజన గుర్తింపు శిబిరంను పలాస ఎంపిడివో కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల శిబిరం విజయ వంతమైంది. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల నుంచి 169 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎ.డి కవితకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, అలిమికో సంస్థ సంయుక్తంతో దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేసేందుకే ఈ శిబిరాలు నిర్వహించామని అన్నారు. దివ్యాంగుల అవసరాలను బట్టి ఆ సంస్థల వైద్యులు నిర్ధారించి త్వరలో పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో రమేష్‌నాయుడు, ఇవోపిఆర్డి మెట్ట వైకుంఠరావు, మండల పరిషత్ కార్యాలయం పాల్గొన్నారు.

బెజ్జిపురం యూత్ క్లబ్ సౌజన్యంతో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - పొందూరు : మండలంలో గల హైస్కూల్, ఎంపీ యుపి, మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవ పురస్కరించుకుని బెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన డిబేటింగ్ వివిధ కాంపిటేషన్ పోటీలు నిర్వహించారు. స్కూల్ రెడీనెస్ బాల వికాస్ ప్రోగ్రాంలో భాగంగా ఇండియన్ లెటర్ రఫీ ప్రాజెక్ట్ బెంగుళూరు వారి సౌజన్యంతో విజేతలకు స్వతంత్ర దినోత్సవం రోజున మువ్వెనల జెండా ఆవిష్కరించిన తదనంతరం గెలుపుపొందిన వారికి బహుమతులు అందివ్వాలని కోరుతూ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాశాల ప్రిన్సిపాల్లకు ఆ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ కాళ్ళ శ్రావణి,జి హేమ సుందర్రావు చేతుల మీదుగా బహుమతులు అందించారు.

దేశ ప్రగతికి ప్రజలు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - జి.సిగడాం : వచ్చే 2047 నాటికి దేశ స్వయం అభివృద్ధి సాధించేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని మధుపాం సర్పంచ్ బోగాది అప్పలనాయుడు కోరారు. అజాదీ కా అమృత్ మహెూత్సవం ముగింపు వేడుకల్లో భాగంగా మధుపాం అమృత్ సరోవర్ వద్ద "నా భూమి - నా దేశం"కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మధుపాం గ్రామం తరపున మట్టిని నెహ్రూ యువ కేంద్రానికి అందించారు. ఈ శుభ తరుణంలో మొక్కలు నాటారు.ఆ తరువాత ఈనెల 30న న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్ లో జరిపే జాతీయ ముగింపు కార్యక్రమంలో మట్టిని సమర్పిస్తారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లి తవిటి నాయుడు, ఏ.పి.డి లోకేష్, ఏ.పి.ఓ సత్యనారాయణ, టి.ఏ సతీష్, ఎఫ్. ఏ పోతయ్య, నెహ్రూ యువ కేంద్రం బ్లాక్ వాలంటీర్లు చందన రవీంద్ర, కామర్సు నాగరాజు, గ్రామ ప్రజలు, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో కొత్తూరులో పవన్ వారాహి యాత్ర

జనసేన పాతపట్నం ఇంఛార్జి చైతన్య

విశాలాంధ్ర - కొత్తూరు : మరో నెలరోజుల్లో కొత్తూరు లో జనసేన అధినేత పవన్కళ్యాణ్ వారాహి యాత్ర నిర్వహించడం జరుగుతుంది అని జనసేన పాతపట్నం ఇంఛార్జి గేదల చైతన్య అన్నారు.శుక్రవారం ఇక్కడ పార్టీ ద్వితీయ స్థాయి నాయుకులు చిన్న పాటి బహిరంగ సభ నిర్వహించారు స్థానికులు కాకుండా ఎక్కడెక్కడి నుండో వచ్చిన లక్ష్మీపార్వతి, శత్రుచర్ల విజయరామరాజు , రెడ్డి శాంతి వగైరాలు పాతపట్నం నుండి పోటిచేయడం ఏమిటి అని జనసేన నాయుకులు ప్రశ్నించారు. ఈ సమావేశం లో పార్టీ వీర మహిళా యశస్విని స్థానిక జనసైనికులు పాల్గొన్నారు

నెమలి కొండను అమ్మేస్తున్నారు..!

విశాలాంధ్ర - పలాస : నెమలికొండ ప్రాంతంలో పునాదులు వెలుస్తుంటాయి... అధికారులు ఎవరైనా వెళ్లి నిర్మాణ కార్మికులను ప్రశ్నిస్తే తమకు వారి పేర్లు తెలియదని, కేవలం రోజువారి కూలీ పనులు చేసుకోవడానికి తాము వచ్చామని చెపుతుంటారు. ఈ విధంగా ప్రతి రోజు ఒక్కో పునాదికి సంబంధించిన హద్దులు అక్కడ వేసుకోవడం నిత్యకృత్యంగా మారింది. ఇది నెమలికొండ దిగువనున్న పోరంబోకు భూముల పరిస్థితి ఇది. ఇప్పటికే కొండను అమ్ముకున్న అక్రమార్కులు ప్రస్తుతం దత్తాశ్రమం వెనుక భాగాన ఉన్న సుమారు 3 ఎకరాల భూమిని చదును చేస్తు ప్లాట్లుగా విభజించి అమ్మకానికి పెట్టుకున్నారు. గతంలో ఒకరిద్దరు భూములు ఆక్రమించుకొని అమ్ముకోవడం చూసాం...కానీ ఇక్కడ మాత్రం పది మంది బృందంగా ఏర్పడి ఎవరికీ అను మానాలు రాకుండా విషయం బయటకు పొక్కకుండా పక్కాగా ప్రభుత్వ భూములు అమ్ముకుం టున్నారు. ప్రస్తుతం పలాస - కాశీబుగ్గ మార్కెట్లో అమ్మకానికి పెట్టిన భూమి విలువ రూ.3 కోట్ల వరకూ ఉంటుంది. నెమలి కొండకు ఒకవైపు పూర్తిగా పోల్చుకోలేని విధంగా ఆక్రమణలు జరిగి అమ్మకాలు కూడా జరిగిపోయాయి. నేతల వత్తిళ్లకు తలొగ్గి అధికారులు సైతం చేతులు ఎత్తేసిన పరిస్థితి ఇక్కడ ఉంది. తాజాగా పడమర భాగాన ఉన్న భూములపై అక్రమార్కుల కన్ను పడింది. దీనిపై ఎటువంటి పోటీ లేకపోవడంతో కొండను తవ్వి చదును చేసారు. తాజాగా పడమర భాగాన ఉన్న భూములపై అక్రమార్కుల కన్ను పడింది. కొంత భాగంలో ఫ్లాట్లు వేసుకొని అమ్మకాలు కూడా జరిపినట్లు స్పష్టమవుతోంది. జంట పట్టణాలకు ఆభరణాలుగా ఉండే సూదికొండ ఇప్పటికే కనుమరుగయ్యే పరిస్థితి ఉండగా, తాజాగా ఆ జాబితాలో నెమలి కొండ చేరిపోవడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. వ్యవహారంపై తహశీల్దార్ ఎల్.మధుసూధనరావు దృష్టికి తీసుకురాగా తక్షణం వాటిపై చర్యలు తీసుకు ఉంటామని స్పష్టం చేసారు. సర్వేయర్. ఆర్ఎస్ఐలకు తగు ఆదేశాలు జారీ చేసారు. కొండను అమ్ముకుంటున్న వ్యక్తుల వివరాలు. వారి వద్ద ఉన్న పత్రాలు తీసుకురావాలని ఆదేశించారు.

ఘనంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ జయంతి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మాజీ మున్సిపల్ ఛైర్మన్ పిలక పోలారావు 68వ జయంతి వేడుకలను బెల్లుపడ గ్రామంలో అతని విగ్రహం వద్ద ప్రస్తుత మున్సిపల్ ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీ ఛెయిర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావులు ముఖ్య అతిధులుగా హాజరై పోలారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఇతర వై.సి.పి నాయకులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అందరితో కలివిడిగా ఉంటూ, ప్రజల సమస్యలపై స్పందిస్తూ స్థానికుల హృదయాల్లో తగిన స్థానం సంపాదించుకున్నారని అన్నారు. అతని వారసురాలిగా రాజలక్ష్మి మున్సిపాలిటీకి సేవలను అందిస్తున్న తీరును అభినందిస్తున్నట్లు చెప్పారు. జెడ్పీ ఛెయిర్‌పర్సన్ మాట్లాడుతూ ఈ రోజుల్లో తండ్రి విగ్రహం పెట్టి ప్రతి సంవత్సరం అందరికి పిలిచి తండ్రిని గుర్తు చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. పోలారావు వంటి ముఖ్య నేతకు వారసురాలిగా ఉండడం తన అదృష్టమని మామయ్య బాటలో నడుస్తూ ప్రజలతో ఉంటామని చెప్పారు. అనంతరం ముఖ్య అతిధులు, వై.సి.పి నాయకులు, కుటుంబ సభ్యులు చేతుల మీదుగా పలువురు పేదలకు, పారిశుద్ధ్య కార్మికులు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్.రమేష్, ఇచ్చాపురం, కంచిలి ఎమ్పీపీలు బోర పుష్ప, పైల దేవదాస్, వి.ఆర్.ఓ ఉప్పాడ రాజు, వై.సి.పి జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, ప్రకాశరావు పట్నాయిక్, కారంగి మోహనరావు, పరపటి కోటి, పిలయ యాదవ రావు, తడక జోగరావు, కౌన్సిలర్లు, ఎమ్పీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఏపీటీఎఫ్ ఆద్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా శనివారం ఉదయం 9 గంటలనుంచి రాత్రి 9 గంటలవరకు 12 గంటలు నిర్వహించనున్న ధర్నాను విజయ వంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు ఎల్. కరుణాకర్ కోరారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మార్చుకోవాలని, పాఠశాలలను నిర్వీర్యం చేస్తునన జీవోను రద్దు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ యదాతధం అమలు చేయాలని కోరుతూ ఈ ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులందరు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సోంపేట మండలానికి రూ.6 కోట్లు సున్నా వడ్డీ జమ

విశాలాంధ్ర - సోంపేట : మహిళ సంఘాలకు సున్నా వడ్డీ పథకాన్ని నాలుగో విడత కింద అమలు చేసిన నేపథ్యంలో సోంపేట మండలానికి ఈ పథకం ద్వారా 6.25 కోట్లు జమ చేశారు. ఈ మేరకు ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు చేతుల మీదుగా మహిళా సమాఖ్యకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో చెక్కును అందజేశారు. మొత్తం 1912 సంఘాలకు 22604 మంది సభ్యులకు తీసుకున్న రుణాలకు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని తిరిగి వారి ఖాతాల్లో రీయంబర్స్‌మెంట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీడీఓ బి.వెంకటరమణ, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, బొమ్మిడి ధర్మరాజు, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

వలసలు నిరోధించాలి : విద్యావేత్త సిరిపురం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : అరకొర ఉపాధితో బతుకు జట్కాబండి సాగించలేక ఉపాధి నిమిత్తం ఇక్కడ కూలీలు వేరువేరు ప్రాంతాలకు వెళ్లి ఉపాధి పొందుతున్నారని, అలాగే వేర్వేరు ప్రాంతాలలో ఉన్న నాయకులు మాత్రం ఎమ్మెల్యే తదితర పదవుల కోసం పోటీ చేసేందుకు పాతపట్నం నియోజకవర్గానికి వలస వస్తూ ఉంటారని తెలియజేస్తూనే ఈ వలసలు నిరోధించవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యావేత్త, సిరిపురం తేజేశ్వర రావు అన్నారు. వలస, వారసత్వ పాలకల విముక్తి - పాతపట్నం సమగ్రభివృద్ధి సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా మెళియాపుట్టి మండలంలో శుక్రవారం నాడు బందపల్లి నుండి గొప్పిలి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వలస, వారసత్వ పాలనే మన పాతపట్నం నియోజకవర్గం వెనుకబాటుతనానికి ఒక కారణమన్నారు. వలస నాయకులకు పాతపట్నం ఒక పునరావస కేంద్రంగా తయారైందని అలా వచ్చిన వారికి ఇక్కడ సొంత ఇల్లు, భూములు, స్థిర నివాసాలు ఏవి ఉండవంటునే అభివృద్ధి చెయ్యాలనే సంకల్పం వారికి ఉండదన్నారు. ఆనాడు మహాత్మా గాంధీ స్వాతంత్రోద్యమ కాలంలో క్విట్ ఇండియా నినాదాన్ని తెచ్చినట్టుగానే ప్రస్తుతం పాతపట్నం నియోజకవర్గంలో వలస నాయకులకు స్థానం లేకుండా క్విట్ పాతపట్నం అనే నినాదం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల వేర్వేరు ప్రాంత ప్రజలకు ప్రయోజనం కల్పించాలనుకున్నప్పటికీ స్థానిక ప్రజానీకానికి ప్రయోజనం అంతంత మాత్రమే తెలియజేస్తూనే ఈ విషయమై పాలకులకు ఎంతవరకు అవగాహన ఉందో తేటతెల్ల మవుతుందన్నారు. రైతు సమస్యలపై స్పందించే నాయకుడు లేడని గిడ్డంగి, కోల్డ్ స్టోరేజ్ తదితర సౌకర్యాలు శూన్యమన్నారు. విద్యాపరంగా తీసుకున్నట యితే ఇక్కడ టెక్నికల్, ఉన్నత విద్య కళాశాలలు, వృత్తివిద్య కోర్సులు తదితర వాటిని కల్పించే పరిస్థితులు కరువయ్యాయన్నారు. నియోజకవర్గంలో కొత్తూరు మినహా మరి ఏ మండలంలో అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో అత్యధిక గిరిజన మండలమైన మెళియాపుట్టిలో ఇప్పటివరకు ఐటీడీఏను సకాలంలో ఏర్పాటు చేయాలనే ఆలోచన ఇక్కడ పాలకులకు లేనట్లు కనిపిస్తుందన్నారు. ప్రజాశ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఏ పార్టీ నుండి ఎవరు పోటీ చేసిన వారు స్థానికులే అయి ఉండాలని ఆ దశగా ఆయా పార్టీల సైతం దూరదృష్టితో వ్యవహరించి అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్థానికుడే రావాలి, స్థానికడే కావాలి, వలస కుటుంబ వారసత్వ నాయకుల పాలన పోవాలన్నారు. ఆయనతోపాటుగా సిరిపురం మిత్ర బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమి రుణం తీర్చుకుందాం

ఎస్.బి.ఐ. మేనేజర్ డి.అశోక్ చక్రవర్తి

విశాలాంధ్ర - కవిటి : మాతృభూమి రుణం తీర్చుకుందాం అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు, ఎస్బిఐ మేనేజర్ అశోక చక్రవర్తి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎస్.బి.ఐ. వారి సౌజన్యంతో ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో మేరీ మాటి - మేరీ దేశ్ (నా భూమి - నా దేశం) కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు, ఎస్.బి.ఐ. మేనేజర్ డి.అశోక్ చక్రవర్తి మాట్లాడుతూ నా భూమి ఎంతో మంది త్యాగమూర్తులు, పోరాట యోధులను కన్నదని అన్నారు.నా భూమి బానిస సంకెళ్ళ విముక్తి కోసం పోరాడి అసువులు బాసిన ఎందరో అమరులకు నివాళులు అర్పిస్తూనే, మాతృభూమి రుణం తీర్చుకోవడానికి ఆజాదీకా అమృత్ మహెూత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ. సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. జె. పాపారావు, జి. విష్ణుమూర్తి, పి.హరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.